News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :174 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 1, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## పీవోకేలో పాకిస్థాన్ దమనకాండపై భారత్ సీరియస్

- అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని పిలుపు
- పాకిస్థాన్‌ను జవాబుదారి చేయాలని భారత్ డిమాండ్- పీవోకేలో 40మంది పౌరులు మృతి చెందారన్న భారత్
- మరెంతోమంది గాయపడ్డారని భారత్ ఆందోళన

# ఆడబిడ్డల శానిటరీ ప్యాడ్ల సొమ్ము మాయం



**విద్యార్థుల స్కాలర్‌షిప్ నిధులను దారి మళ్లించిన రేవంత్ సర్కార్..**

- విద్యా మాఫియా కేటుగాళ్లు పల్లా,కొమ్మూరి
- అమెరికా తరహాలో విద్య అందిస్తాం
- కత్తెర గుర్తుతో చరిత్ర మారుస్తాం
- సీతక్క కంటే సీనియర్ మావోయిస్టు మా వనజక్క
- డాక్టర్ భిక్షపతిని తొలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన మల్లన్న.

- మిగతా 2లో...

**ఆడబిడ్డల సొమ్ము దొంగతనం.. 74 కోట్లు ఏమైనట్టు?**



**సి కె న్యూస్ ప్రతినిది జనగామ,**

జనగామ జిల్లా కేంద్రంలోనీ జూబ్లీ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం,యూత్ ప్రెసిడెంట్ పిట్టల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బహుజన విద్యార్థి యువ చైతన్య సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు తన శైలిలో అధికార, ప్రతిపక్ష పార్టీలపై నిప్పులు చెరిగారు. విద్యార్థుల సమస్యలు, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, విద్యా వ్యాపారం చేస్తున్న రాజకీయ నాయకుల తీరుపై ఆయన మండిపడ్డారు.

గత కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిది, పదో తరగతి చదువుతున్న ఆడబిడ్డల కోసం ప్రవేశపెట్టిన శానిటైజేషన్ స్కీమ్ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం అటకెక్కించిందని మల్లన్న మండిపడ్డారు. “ఆడబిడ్డల శానిటరీ ప్యాడ్ల కోసం కేటాయించిన 74 కోట్ల రూపాయలను దొంగతనంగా ఎత్తుకపోయి తిన్నారని ధ్వజమెత్తారు.





## “కొంచెమైనా సిగ్గు మిగిలి ఉంటే- అమిత్ షాతో రాజీనామా చేయించండి”

- నీట్ లీకేజీ నిరసనకారులపై మోదీ సర్కార్‌వి కక్షసాధింపు చర్యలు
- మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు

# మీ పెట్టుబడులకు రక్షణ

- వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం
- ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్యూచర్ సిటీకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- సీఐఐ ఉత్తరాది ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ విభజించాం

**హైదరాబాద్:** పెట్టుబడులకు సురక్షిత స్థానమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఉత్తరాది ప్రతిని ధులను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడు లకు రక్షణగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులు శుక్రవారం భేటీ అయ్యారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలనలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా, ఐటీ కంపెనీలు హైదరాబాద్కు తరలివచ్చాయని సీఎం తెలిపారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో కొన్ని పాలసీలు ప్రవేశపెట్టారని.. వాటిని కొనసాగిస్తూనే తాము సరికొత్త పాలసీలు తీసుకువచ్చామని చెప్పారు.



## తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు తేదీ మరోసారి పెంపు

- తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు తేదీ మరోసారి పొడిగించిన ఈసీ
- ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువు ఆగస్టు 10 వరకు పొడిగింపు
- రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తి
- ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయినప్పటికీ, ఓటర్లు వాటిని నింపి ఇవ్వాల్సి ఉంది
- ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తవ్వాల్సి ఉంది



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) గడువు తేదీని ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి పొడిగించింది. ఆగస్టు3వ తేదీతో పూర్తి కావాల్సిన ఎన్యూమరేషన్ ప్రక్రియను ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయినప్పటికీ, ఓటర్లు వాటిని నింపి ఇవ్వాల్సి ఉంది. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తవ్వాల్సి ఉంది. జూన్ 25వ తేదీ నుంచి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్? పూర్తయినట్లు ఈసీ తెలిపింది. హైదరాబాద్ నగరంలో 56.31 శాతం, రంగారెడ్డి జిల్లాలో 63.43 శాతం ఎన్యుమరేషన్ పూర్తయినట్లుగా ఎన్నికల సంఘం వెల్లడించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37శాతం వివరాలు 2లో..




## ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తగ్గనున్న వర్షాలు

- దక్షిణాదిలో 125 ఏళ్లలో లేనంతగా పెరిగిన రాత్రి ఉష్ణోగ్రతలు!
- దేశంలో మలిదశ రుతుపవన వర్షాలు సాధారణం కంటే తక్కువే
- వాతావరణ శాఖ అంచనా
- “ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు

## రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ షురూ

- రాష్ట్రంలో ప్రారంభమైన ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ
- తహశీల్దార్, మీ సేవా కేంద్రాల్లో ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇస్తారన్న ఉపముఖ్యమంత్రి భట్టి
- కుటుంబ సమాచారం, సభ్యుల వివరాలతో సర్టిఫికెట్ జారీ
- భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో ఫ్యామిలీ రిజిస్టర్ కీలకంగా మారే అవకాశం




హైదరాబాద్

రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తహశీల్దార్, మీ సేవా కేంద్రాల్లో ఫ్యామిలీ ధ్రువపత్రాలు ఇస్తారని ఆయన తెలిపారు. కుటుంబ సమాచారం, సభ్యుల వివరాలతో సర్టిఫికెట్ జారీ చేస్తారని వెల్లడించారు. ఫ్యామిలీ సర్టిఫికేట్ అన్ని చోట్ల చెల్లుతుందని ఆయన స్పష్టం చేశారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం రేషన్‌కార్డుల్లోని సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకోనున్నారు. పౌర సరఫరాలశాఖ డేటాను రెవెన్యూశాఖ తీసుకోనుంది. ఫ్యామిలీ రిజిస్టర్ డిజిటల్ రూపంలో ఉంటుంది. ప్రతీ కుటుంబానికి గుర్తింపు కార్డును ఇస్తారు. రేషన్ కార్డు నంబరునే ఫ్యామిలీ రిజిస్టర్ ఐడెంటిఫికేషన్ నంబర్ (ఫ్రిన్)?గా ఇవ్వాలని యోచిస్తున్నారు. రిజిస్టర్‌లో ప్రతి కుటుంబానికి రిజిస్టర్ ఐడెంటిఫికేషన్ నెంబరు, కుటుంబ యజమాని, వివరాలు 2లో..



## పీఎం కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు

- రూ.4.51లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రూ.3.15 లక్షల కోట్లు కేటాయింపు
- ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36,441 కోట్లు
- ‘పీఎం కిసాన్’ పథకం ద్వారా ఇప్పటివరకు 23 విడతల్లో మొత్తం 4.47 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సహాయం

# ఆడబిడ్డల శానిటరీ ప్యాడ్ల సొమ్ము మాయం

**స్కాలర్‌షిప్ నిధుల దారి మళ్ళింపు..**

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు అందాల్సిన 1900 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ నిధులలో కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేసి, మిగిలిన సొమ్మును రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇతర పనులకు దారి మళ్లించిందని మల్లన్న ఆరోపించారు. "పోలీసు శాఖలోని ఒక కుక్క ఆహారం కోసం నెలకు 16,000 రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, హాస్టల్‌లో ఉండి చదువుకునే పేద బిడ్డలకు కనీసం 2000 రూపాయలు కూడా ఇవ్వడం లేదు. కుక్కకు ఉన్న విలువ కూడా విద్యార్థులకు లేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.శ్రీ చైతన్య, నారాయణ వంటి విద్యా సంస్థలు ఇతర రాష్ట్రాల విద్యార్థుల ర్యాంకులను తమవిగా చూపించుకుంటూ తప్పుదోవ పట్టించే ప్రకటనలతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు

**చట్టాల అమలులో విఫలం:**

'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009' ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు దక్కాల్సిన 25% ఉచిత సీట్ల గురించి ప్రభుత్వం ప్రజలకు చెప్పడం లేదని, ఆ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు.భారతదేశంలో విద్య కోసం అత్యంత తక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, దీనివల్ల రాష్ట్ర విద్యా వ్యవస్థ దేశంలోనే 18వ స్థానానికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు నింపడం కోసమే పదవ తరగతిలో అందరినీ పాస్ చేస్తున్నారని, ఇది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని ఆయన పేర్కొన్నారు

**రాజకీయ నాయకుల ద్వంద్వ నీతి:** మాజీ ముఖ్యమంత్రి మనవడు అమెరికాలో చదువుకుంటుంటే, పేద విద్యార్థులు మాత్రం కూలిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

**జనగామలో విద్యా వ్యాపారం..** పల్లా, కొమ్మూరిలపై ఆగ్రహం జనగామ నియోజకవర్గంలో రాజకీయం విద్యా వ్యాపారవేత్తల చేతుల్లో బందీ అయిందని మల్లన్న విమర్శించారు. ఒకవైపు అనురాగ్ యూనివర్సిటీ యజమాని పల్లా రాజేశ్వర్ రెడ్డి, మరోవైపు కొమ్మూరి ఇన్స్టిట్యూట్ అధినేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విద్యను అమ్ముకుంటూ కోట్ల రూపాయలు గడిస్తున్నారని ధ్వజమెత్తారు. "1,26,000 బీసీ ఓట్లున్న జనగామలో కేవలం 11,000 ఓట్లున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వీళ్ళే ఎందుకు ఏలాలి? ఈ విద్యా వ్యాపారుల నుంచి జనగామను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది" అని ఆయన పిలుపునిచ్చారు.

**తొలి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ భిక్షపతి ప్రకటన**

ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున జనగామ నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ భిక్షపతిని తీన్మార్ మల్లన్న అధికారికంగా ప్రకటించారు. 20 ఏళ్ల పాటు సైన్యంలో దేశానికి సేవ చేసి వచ్చిన ముదిరాజ్ బిడ్డ భిక్షపతిని గెలిపించుకోవాలని, అప్పుడే జనగామలో పేద బిడ్డలకు ఉచిత విద్య, మెరుగైన భవిష్యత్తు అందుతుందని ఆయన పేర్కొన్నారు.

**ఉచిత విద్యే లక్ష్యం.. కత్తెర గుర్తుతో చరిత్ర మారుద్దాం!**

అమెరికా వంటి దేశాల్లో 12వ తరగతి వరకు ఉచిత విద్య అందుతోందని, తెలంగాణలో కూడా ప్రతి ప్రైవేట్ కాలేజీలో ఫ్రీ ఎడ్యుకేషన్ అందే వరకు టిఆర్పి పోరాడుతుందని మల్లన్న స్పష్టం చేశారు. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం దక్కాల్సిన 25% ఉచిత సీట్ల గురించి ఏ ప్రభుత్వం మాట్లాడటం లేదని ఆయన విమర్శించారు. మన తలరాతలు మారాలంటే 'కత్తెర' గుర్తుపై ఓటు వేసి రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు.

**అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ**

సమావేశం అనంతరం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థానిక 5 మరియు 13వ వార్డుల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు మల్లన్న గారికి ఘన స్వాగతం పలికారు. ప్రజలను ఉద్దేశించి మల్లన్న మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్,మహిళా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ పుష్ప లీలా,మైనారిటీ అధ్యక్షులు సల్మాన్,యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్యదర్శి ప్రవీణ్ రాజ్,సహాయక కార్యదర్శి గిరగాని బిక్షపతి గౌడ్,యూత్ జనరల్ సెక్రటరీలు వీరమల్లు అనిల్,పోలు రాజు , మహిళా ఉపాధ్యక్షురాలు చేసుకూరి మౌనిక యాదవ్,రాష్ట్ర నాయకులు సుతారపు రంగన్న,స్టేట్ ఆఫీసు కోఆర్డినేటర్ లింగం యాదవ్,సంయుక్త కార్యదర్శి గడ్డం కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు రేణుగుంట్ల మురళి బైండ్ల మరియు బోడ రమేష్ నేత, మైనారిటీ జిల్లా అధ్యక్షులు యాకుబ్ పాషా, జిల్లా మహిళా అధ్యక్షురాలు దండు రాణి, హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సత్యనారాయణ,నియోజక వర్గ ఇంచార్జి సీసా శ్రీధర్ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు యమంకి విజయ్,యూత్ ప్రధాన కార్యదర్శి వంశీ,కార్యదర్శి గంగరాజు, విద్యార్థి విభాగం అధ్యక్షులు వెంపటి అజయ్, పట్టణ అధ్యక్షులు గుజ్జుక రాజు,పట్టణ యూత్ అధ్యక్షులు పానుగంటి కృష్ణ,యూత్ కార్యదర్శి ఎనగందుల.ఉమేష్, మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎండి పాషా, జలీల్ పాషా, సల్మాన్, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు, వరదలతో పలు చోట్ల నిలిచిన రాకపోకలు, నీటమునిగిన పంట పొలాలు

ఉత్తర తెలంగాణలో మూడోరోజు వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో వరదల తీవ్రత తగ్గింది. కానీ ఎగువ నుంచి గోదావరికి వస్తున్న వరదతో పలు చోట్ల రాకపోకలు నిలిచిపోగా వరి, పత్తి, సోయా పంటలు నీట మునిగాయి. సింగరేణి బొగ్గుగనుల్లో వర్షపు నీరు నిలిచి ఉత్పత్తి ఆగిపోయింది. ఎల్?నినో ప్రభావంతో వెలవెల బోయిన గోదావరి పరివాహక ప్రాంతం రెండ్రోజులుగా కురిసిన వర్షంతో జలకళను సంతరించుకుంది.



**పంట చేలలోకి వరద**

రెండ్రోజులుగా కురిసిన వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రవహిస్తున్న నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాలోని భీంపూర్ మండలం గుబిడి గుండా ప్రవేశించే పెన్ గంగ నది ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెటి వద్ద ప్రాణహిత నదికి వరదనీరు వచ్చి చేరుతోంది. పరివాహక ప్రాంతాలైన భీంపూర్, జైనథ్, బేలా మండలాల్లో పంట చేలలోకి వరద చేరి పత్తి, సోయా వంటి పంటలు నీట మునిగాయి. నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి జోరందుకుంది. సింగరేణి ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా స్తంభించింది.

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో పలు గనుల్లోకి వరద నీరు చేరడంతో ఉత్పత్తికి అంతరాయం కలిగింది. వరద నీరు కాలువలుగా మారడంతో భారీ వాహనాలు ఉపరితలంలోనే నిలిచిపోయాయి. పెద్దపల్లి జిల్లా కన్నాల పరిసరాల్లోని బొగ్గుబావి నుంచి మట్టి దిగువనున్న పంట పొలాల్లో చేరుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇదే విధంగా ప్రతీ ఏడాది మట్టి కొట్టుకొచ్చి పంటలు నాశనం అవుతున్నాయని రైతులు వాపోయారు.

**నిండుకుండలా చెరువులు, కుంటలు**

నిజామాబాద్ జిల్లాకు ముసురు పట్టింది. డిచ్‌పల్లి, సిరికొండ, ధర్పల్లి, మోపాల్, జక్రాన్ పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం పడుతుంది. ఇప్పటికే కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు నిండుకుండను తలపిస్తున్నాయి. డిచ్‌పల్లి మండలంలోని బర్దిపూర్ కోణంచెరువు అలుగు పారుతోంది. ధర్పల్లి మండలంలోని వాడి, ముత్యాలమ్మ వాగులకు వరద భారీగా వస్తుంది. బోధన్ నియోజకవర్గంలోని కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతుంది. నదిలోని శివాలయం నీటమునిగింది.

**పెద్ద చెరువుకు గండి**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి తాగునీటికి ఆధారమైన పెద్ద చెరువు నుంచి నీరు వెళ్లిపోవడంతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెరువు మత్తడి పక్కన గట్టును కొద్దివరకు తొలగించడంతో చెరువులో ఉండాల్సిన నీరంతా పొంగిపొర్లి వాగులో కలిసిపోతోంది. చెరువులోని చేపలు సైతం బయటకు కొట్టుకుపోయాయి. పురపాలక, నీటిపారుదల అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే చెరువు ఖాళీ అవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**కూలిన పాఠశాల**

వర్షాలకు సంగారెడ్డి మండలం కల్పగూర్?లోని ఉన్నత పాఠశాలలోని రికార్డు గదిలో రేకులు కూలాయి. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఘటన జరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శిథిలావస్థలో ఉన్న గదుల మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయట్లేదు**

ములుగు జిల్లా వాజేడులోని పలు ఇళ్లలోకి గోదావరి వరద భారీగా చేరింది. అధికారులు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు చేపట్టగా పలువురు స్థానికులు నిరాకరించారు. ప్రతి ఏటా వరదల సమయంలో వేరే ప్రాంతాలకు తరలించడం తప్ప తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయట్లేదని బాధితులు వాపోయారు.

**వరదలో చిక్కుకున్న వారిని బయటకు చేర్చి**

కొత్తగూడెం జిల్లా చర్ల వద్ద ఇసుక ర్యాంపులో చిక్కుకున్న 50మంది వ్యక్తులను అధికారుల సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఇసుక కోసం వెళ్లగా ఒక్కసారిగా వరద పోటెత్తడంతో ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతోనే గోదావరి తీరంలోనే మిషన్ ఆపరేటర్లు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు ఉండిపోయారు. దీనిపై స్పందించిన అధికారులు వారిని పడవల్లో ఒడ్డుకు చేర్చారు. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో భద్రాద్రి జిల్లా పర్ణశాల వద్ద సీత వాగు ఉప్పొంగింది. ఈ ప్రవాహంతో పర్ణశాల వద్ద గల నార చీరల ప్రాంతం సీతమ్మ వారి విగ్రహం మునిగాయి. దీంతో అధికారులు భక్తులను పరిసర ప్రాంతాలకు అనుమతించట్లేదు.

# పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

**జూరాల 24 క్రస్టు గేట్ల ఎత్తివేత**

**శ్రీశైలం ప్రాజెక్టులోకి 1.31 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**



**ధరూరు/అచ్చంపేట:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. గురువారం రాత్రి 9 గంటల వరకు ప్రాజెక్టుకు 1.04 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు 1.22 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. కృష్ణానది వరద ప్రవాహాన్ని బట్టి ఉదయం నుంచి క్రమక్రమంగా క్రస్టు గేట్ల సంఖ్యను పెంచుతూ నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు 24 క్రస్టు గేట్లను ఎత్తి స్పిల్‌వే ద్వారా 95, 592 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా మరో 35,502 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతు న్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.01 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు పీజేపీ అధికారులు తెలిపారు. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు భారీ ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ప్రాజెక్టుకు జూరాల నుంచి స్పిల్‌వే, విద్యుదుత్పత్తి ద్వారా 1,31,094 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 834.40 అడుగులతో 54 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు.

## మీ పెట్టుబడులకు రక్షణ

-మొదటిపేజీ తరువాయి

విధానపరమైన స్తబ్దత లేదని.. నాయకులు ఎవరైనా, పార్టీ ఏదైనా మంచి పాలసీ తీసుకొస్తే అది కొనసాగుతోందన్నారు. ఫారూచ్యన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలనేది తమ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాలుష్యంతో ఢిల్లీ, వర్షాలతో ముంబై, ట్రాఫిక్ కష్టాలతో బెంగళూరు, ప్రకృతి వైపరీత్యాలతో చెన్నై సతమవుతున్న నేపథ్యంలో భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించామని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ప్రాంతాన్ని క్యూర్‌గా గుర్తించామని, ఇక్కడ సేవా రంగానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఔటర్ నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు వరకు ప్రాంతాన్ని ప్యూర్‌గా గుర్తించామని.. అక్కడ తయారీ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రీజనల్ రింగ్‌రోడ్డు వెలుపల వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు రేవంత్ వివరించారు. హైదరాబాద్ పరిధిలోని పరిశ్రమలను ప్యూర్ ప్రాంతానికి తరలిస్తామని స్పష్టం చేశారు. రేడియల్ రోడ్లు నిర్మిస్తామని.. పోర్టుకు అనుసంధానంగా రహదారులు అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నామని తెలిపారు.

**రెట్టింపు ఆదాయం..**

తెలంగాణ సంస్కృతి తమకు పెద్ద ఆస్తి అని.. హైదరాబాద్‌లో అన్ని రాష్ట్రాల ప్రజలున్నారని సీఎం చెప్పారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టిన దానికి రెట్టింపు ఆదాయం వస్తుందన్నారు. పారిశ్రామికవేత్తలు కోరిన వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిత్యం అందుబాటులో ఉంటారని చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రి రెండు నెలలకోసారి, తాను మూడు నెలలకోసారి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. తెలంగాణను తమ సొంత ప్రాంతంగా భావించాలని సీఐఐ ప్రతినిధులకు సీఎం సూచించారు.

**డిమాండ్ ఉన్న కోర్సులే..**

ఏఐ సునామీతో వైట్‌కాలర్ ఉద్యోగాలు పోతున్నందున తాము నైపుణ్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని చెప్పారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని.. వాటిలో శిక్షణ పొందిన వారికి 100 శాతం ఉద్యోగాలు వచ్చాయన్నారు. డిమాండ్ ఉన్న కోర్సులనే బోధిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని జీసీసీల్లో 200 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని చెప్పారు. డేటా సెంటర్లపై అమెజాన్ రూ. లక్ష కోట్లు, అదానీ రూ. 35 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నాయని వివరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, సీఐఐ ఉత్తరాది వైస్ చైర్మన్ శారదా సూరి మార్వా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు తేదీ మరోసారి పెంపు

-మొదటిపేజీ తరువాయి


ఎన్యుమరేషన్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా 3.38కోట్లకు పైగా ఓటర్లు ఉండగా ఇంకా సుమారు 60 లక్షల మంది ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించలేదు. వారిలో సుమారు 30లక్షల మంది అన్?కలెక్టెబుల్ కేటగిరీలో ఉన్నట్లు బీఎల్ఓలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి నివేదించినట్లు తెలుస్తోంది. చనిపోవడం లేదా శాశ్వతంగా మరో ప్రాంతానికి వెళ్లిపోవడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఫారాలు ఇవ్వడం లేదని గుర్తించారు. అలాంటి ఓటర్ల పేరు ముసాయిదా జాబితా నుంచి తొలగించే అవకాశం ఉంది.

తెలంగాణలో చేపట్టిన సర్ ప్రక్రియపై కీలక సమాచారం వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల ఓట్లను మళ్లీ తిరిగి వెనక్కి తీసుకునేందుకు వీలు లేని (అన్‌కలెక్టబుల్) వాటిగా పరిగణిస్తూ వాటిని తొలగించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధమవుతున్నట్లుగా సమాచారం. సర్వే పూర్తయిన ప్రాంతాల్లో ఓటర్లకు నూరు ఎన్యూమరేషన్? పత్రాలు అందించామని, వాటిలో కొన్ని పత్రాలు సేకరించేందుకు వీలు లేకుండా ఉండటంతో వాటిని అన్?కలెక్టబుల్?గా నిర్ధారిస్తున్నట్లు అధికారులు గణాంకాలతో చూపిస్తున్నట్లు తెలిసింది.

**రెండు వారాల్లోనే 13 లక్షల నుంచి 40 లక్షలకు**

అన్‌కలెక్టబుల్ జాబితాలో ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ (ఏఎస్‌డీ) కేటగిరీ కింద ఉండే ఓటర్లను చేరుస్తూ, వారి ఓట్లను తీసివేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు ఎన్నికల సంఘం(ఈసీ) అధికారులు చెబుతున్నారు. అయితే 14 రోజుల కిందట సోషల్ మీడియాలో ఎలక్షన్ కమిషన్? డ్యాష్?బోర్డు వైరల్? అయ్యింది. అందులో 13 లక్షల మంది ఓటర్లు ఏఎస్?డీ పరిధిలో అన్?కలెక్టబుల్? కింద నమోదైనట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఈ సంఖ్య రెండు వారాల్లోనే 40 లక్షలకు చేరుకోవడం గమనార్హం.

## రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ షురూ




-మొదటిపేజీ తరువాయి

కుటుంబ సభ్యులందరి పేర్లు, వయసు, కుటుంబ పెద్దతో బంధుత్వం, ఆధార్ నంబరు, చిరునామా తదితర వివరాలు ఉంటాయి. ప్రజలకు అవసరమైనప్పుడు మీ-సేవ కేంద్రాల ద్వారా కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్?ను ఇస్తారు. మీ సేవలో రెవెన్యూ సర్వీసుల విభాగంలో ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ అనే కొత్త సర్వీసు రానున్నట్లుగా తెలుస్తోంది.

**డేటా ఫ్యామిలీ రిజిస్టర్‌కు అనుసంధానం**

మీ సేవ సెంటర్లు , యాప్, వాట్సప్ ద్వారా నిర్ణీత రుసుము చెల్లించి ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసిన రెండు రోజుల్లోనే సంబంధిత మండల తహసీల్దార్ రేషన్ కార్డు డేటా ఆధారంగా డిజిటల్ సైన్?తో మీ సేవ ద్వారా ధ్రువపత్రాన్ని జారీ చేస్తారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కుటుంబ సభ్యుల వివరాల కోసమేనని ఆస్తులపై హక్కులు, లీగల్ హెయిర్ నిర్ధరణకు ఉపయోగపడదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

కుటుంబ రిజిస్టర్‌లో నమోదైన వివరాలన్నీ ధ్రువపత్రంలో ఇవ్వనున్నారు. పౌర సరఫరాల శాఖ డేటాను ఫ్యామిలీ రిజిస్టర్‌కు అనుసంధానం చేయడంతో పాటు మీ సేవ ద్వారా సర్టిఫికెట్?ను జారీ చేసేందుకు అసరమైన సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని ఎలక్ట్రానిక్ సేవల డెలివరీ విభాగాన్ని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. అవసరమైన వివరాలను ఈఎస్‌డీ విభాగానికి ఇవ్వాలని సివిల్? సప్లైస్?శాఖకు స్పష్టం చేసింది.

**ఎందుకోసం ఈ ఫ్యామిలీ రిజిస్ట్రేషన్**

ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాల కోసం కుటుంబ వివరాల ధ్రువీకరణకు సంబంధించి ఇప్పటి వరకు సరైనటువంటి రికార్డులు లేవు. లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల కోసం వారు చెప్పిందే నమ్మాల్సిన పరిస్థితి. ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన అధికారిక సర్టిఫికెట్ పొందే అవకాశం లేదు. ఇలాంటి సమస్యలన్నింటికీ చెక్ పెట్టేందుకు అధికారికంగా ఫ్యామిలీ రిజిస్టర్?ను తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో ఫ్యామిలీ రిజిస్టర్ కీలకంగా మారే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, కర్ణాటక, ఉత్తరాఖండ్, తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాలు పలు పేర్లతో రాష్ట్ర స్థాయి కుటుంబాల డేటా బేస్?ను నిర్వహిస్తున్నాయి. ఫ్యామిలీ రిజిస్టర్ నిర్వహణ, ప్రజలకు సర్టిఫికెట్ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం రెవెన్యూ శాఖకు అప్పగించింది. ఫ్యామిలీ రిజిస్టర్, సర్టిఫికెట్ల విధి విధానాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్? కుమార్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.

## కొణిజర్ల రహదారిపై తృటిలో తప్పిన పెను ప్రమాదం

- కంటైనర్ డ్రైవర్ చాకచక్యంతో పెను ముప్పు తప్పింది



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ జూలై 31 2026:** కొణిజర్ల ప్రధాన రహదారిపై శుక్రవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది.కారు, కంటైనర్ డీసీఎం వాహనం పక్కపక్కనే ప్రయాణిస్తున్న సమయంలో మరో కారు అకస్మాత్తుగా కంటైనర్ ఎడమ వైపునకు కటింగ్ ఇవ్వడంతో ప్రమాద పరిస్థితి నెలకొంది.

అనూహ్యంగా ఎదురైన పరిస్థితిని గమనించిన కంటైనర్ డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి, వాహనాన్ని రోడ్డుపై నుంచి పక్కకు మళ్లించాడు. దీంతో కంటైనర్ రహదారి పక్కనే ఉన్న గుంతలోకి దిగిపోయినా, భారీ ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం గానీ, గాయాలు గానీ జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కొంతసేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, పోలీసులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు.

ఈ ఘటనను చూసిన స్థానికులు, ప్రయాణికులు కంటైనర్ డ్రైవర్ చూపిన సమయస్ఫూర్తిని అభినందించారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించకపోయి ఉంటే భారీ ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉండేదని వారు పేర్కొన్నారు. పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు.

## రేషన్ కార్డు దారులకు శుభవార్త

E- KYC కి ఆగస్టు 31 వరకు పొడిగించిన ప్రభుత్వం




**సీకే న్యూస్ :**రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త తెలియజేసింది. జు - ఖ్జ గడువు ఇవాల్టి తో ముగియనుండగా దీనిని ఆగస్టు 31 వరకు పొడిగించింది. విజ్ఞప్తుల విన్నపం,సర్ ప్రక్రియ కొనసాగుతుందడం మరియు భారీగా వర్షాలు నడుస్తున్న కారణం తో ఈ వెసులుబాటు కల్పిస్తున్నట్టు తెలిపింది. కాగా రేపటి నుండి జు- ఖ్జ తో సంబంధం లేకుండా రేపు 1 వ తేది నుండి మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వనుంది.

## ముమ్మరంగా దోమల మందు పిచికారీ: సర్పంచ్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో...



**గట్టు మండలం జులై 31:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తప్పట్ల మూర్సు గ్రామంలో పారిశుధ్య పనులు

తప్పట్లమూర్సు (స్థానిక ప్రతినిధి):

గ్రామ ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సే ధ్యేయంగా తప్పట్లమూర్సు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ ఆశీర్వాదం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన పర్యవేక్షణలో ఆదివారం గ్రామ పరిధిలోని ప్రతి వీధి, సందులలో ముమ్మరంగా దోమల మందు (ఫాగింగ్) పిచికారీ చేయించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఆశీర్వాదం మాట్లాడుతూ.. వర్షాల కారణంగా దోమలు వృద్ధి చెంది గ్రామ ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కేవలం దోమల మందు పిచికారీ చేయడమే కాకుండా, మురికి కాలువల వెంబడి బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కొరకు పంచాయతీ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

సెలవు రోజైనప్పటికీ గ్రామ ప్రజల బాగు కొరకు, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రత్యేక శ్రద్ధతో వీధివీధినా దోమల మందు కొట్టించిన సర్పంచ్ ఆశీర్వాదం చొరవపై తప్పట్లమూర్సు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్‌కు, గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీమతి కనగాల గీత మీాజ, వీజుణ,గారికి పదవి విరమణ సన్మాన మహోత్సవ .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన కనగాల గీత నీ శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేయడంలి జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు వార్డ్ మెంబర్

షేక్ మీరాసాహెబ్ మాజీస్కూల్ చైర్మన్ పెంటి రామారావు గ్రామ పెద్దలు బద్రి ఖాసిం నంద్యాల అప్పారావు మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు ఉపాధ్యాయులు బిక్షం నజీర్ కిషోర్ శ్రీదేవి వరలక్ష్మి గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# పుష్కరాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే దృష్టి.

- దేవస్థానం అభివృద్ధి పనుల పరిశీలన.
- వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం కల్పించాలని అధికారులకు సూచన...



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 31,** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్, కరకట్ట డ్రైనేజీ స్లూయిస్‌లను సందర్శించి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పుష్కరాల నాటికి భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. విస్తా కాంప్లెక్స్‌లోని దుకాణాలను తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడి వ్యాపారులు తమ జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయంగా వ్యాపారం చేసుకునేందుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ స్థలం కేటాయించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరిశీలన కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సి.హెచ్. శ్రీనివాసరావు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదర్, ఇరిగేషన్ ఈఈ, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి..**అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారి ఆధ్వర్యంలో బోథ్ మండలం కూచిర్యాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ గారు, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జాదవ్ రోహిదాస్, ఆడే నరేష్, జాదవ్ అంబర్ సింగ్, రాథోడ్ ఈశ్వర్, జాదవ్ సురేష్, రాథోడ్ నగేష్, పవార్ నాందేవ్, ఆడే గజేందర్, రాథోడ్ రామ్, చరణ్ బాబులాల్ తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ శ్రీ కొట్నాక్ తిరుపతి గారు, జిల్లా ఏస్సి సెల్ అధ్యక్షులు పరమేశ్వర్ గారు,ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ గీమ్మ సంతోష్ గారు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ గారు, డీసీసీ జనరల్ సెక్రటరీ గౌలి సంజీవ్ గారు, ఆదిలాబాద్ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న యాదవ్ గారు, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు గారు,బోథ్ కౌన్సిలర్ గిరీష్ గారు,పన్నాల షామెందర్ గారు, బండారి సతీష్ గారు మొహమ్మద్ కౌసర్ గారు,ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ బంగారం దందా బట్టబయలు

**రాగిపై బంగారు ముసుగు.. రుణాల పేరిట మోసం**

**నకిలీ నగలతో బ్యాంకులనే బురిడీ కొట్టించిన ముఠా**

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ జూలై 31 2026:** నకిలీ బంగారు ఆభరణాలను తయారు చేసి బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ కొనుగోలు కేంద్రాలను మోసం చేస్తున్న ముఠాను కారేపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు సింగరేణి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాగర్ శుక్రవారం వివరాలు వెల్లడించారు.

సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. రాగితో ఆభరణాలు తయారు చేసి వాటిపై బంగారు పూత పూసి అసలైన బంగారంలా కనిపించేలా చేసి వివిధ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందడంతో పాటు ప్రైవేట్ గోల్డ్ కొనుగోలు సంస్థలను సైతం మోసం చేసినట్లు దర్యాప్తులో తేలింది.

ఈ క్రమంలో రాంచందర్‌కు చెందిన ఏజెంట్ సునీల్ ద్వారా ఇల్లందులోని ఓ ఫైనాన్స్ సంస్థలో 52 గ్రాముల నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి రూ.3.90 లక్షల రుణం పొందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఆ ఆభరణాలను విడుదల చేయించేందుకు హైదరాబాద్‌లోని ఓ గోల్డ్ కొనుగోలు సంస్థను సంప్రదించి, వారి ప్రతినిధి ద్వారా రూ.5.80 లక్షలు తీసుకుని మోసం చేసి పరారైనట్లు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కారేపల్లి పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.




అరెస్టయిన నిందితుల నుంచి నేరం ద్వారా సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన తెలుపు రంగు వేర్నా కారు (ు౦04దీూ2616), రూ.15 వేల నగదు, నేరాలకు ఉపయోగించిన మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

అరెస్టయిన వారిలో గుగులోత్ సునీల్ కుమార్ (భాగ్యనగర్, కారేపల్లి), ముందాడా రాంచందర్ (కారేపల్లి) ఉండగా, దారవత్ రాకేష్ (సూర్యతండా, కారేపల్లి) పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని సీఐ సాగర్ తెలిపారు.

ఈ కేసును ఛేదించిన దర్యాప్తు అధికారి ఎస్సై గోపి, సహకరించిన ఎస్సై శ్రీకాంత్‌ను సీఐ అభినందించారు.బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టే ముందు లేదా కొనుగోలు చేసే ముందు వాటి స్వచ్ఛతను తప్పనిసరిగా పరీక్షించుకోవాలని, అనుమానాస్పద లావాదేవీలు లేదా వ్యక్తులపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సీఐ సాగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ తరహా మోసాలకు గురైన బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.

# భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.

**43 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం.. 9.32 లక్షల క్యూసెక్కుల ప్రవాహం..**



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 31,** భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం శుక్రవారం ఉదయం 10.14 గంటలకు 43 అడుగులకు చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరిక (ఫస్ట్ వార్నింగ్) జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహిస్తోందన్నారు.

గోదావరి పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా యంత్రాంగం వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, పుకార్లను నమ్మవద్దని, గోదావరి నది వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అత్యవసర పరిస్థితుల్లో జిల్లా ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

ఫ్లడ్ కంట్రోల్ రూమ్ (24ఞ7): 08744-241950

వాట్సాప్: 9392919743

## మాడవి కోశేరావు గారి సేవలు అభినందనీయం: న్యాయవాది పంద్రం శంకర్



**బోథ్, జులై 31:ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మండలం,** రేండ్లపల్లి గ్రామంలో గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన మాడవి లలిత - కోశేరావు దంపతులను గ్రామస్తులు, గ్రామపంచాయతీ సర్పంచ్ అడప నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తిలో ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా, ఆరోగ్య సమస్యలు వెంటాడినా కోశేరావు మాస్టారు తన వృత్తిని దైవంగా భావించి విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ విద్యాబుద్ధులు నేర్పించారని కొనియాడారు. “ఈరోజు నేను ఈ స్థాయిలో ఉండడానికి కోశేరావు గారే ముఖ్య మార్గదర్శకులు” అని పేర్కొంటు , వారు విద్యార్థుల అభ్యున్నతికి, గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు ప్రశంసించారు.

ఉద్యోగ విరమణ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, ప్లేట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నక్కలవాడ సర్పంచ్ అడప నవీన్ కుమార్, పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణ, పటేల్ ఆత్రం సహదేవ్, మాడవి మనోహర్, ఉప సర్పంచ్ మాడవి నాగోరావ్, తోడసం విజయ్ కుమార్, పూజారి సిడం జంగు, మహాజన్ రాయి సిడం కోశేరావు, రోహిదాస్, బీర్షవ్, మధుకర్ మరియు గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవానికి హాజరైన మాజీ జడ్పీటీసీ

బాసు శ్యామల హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం కొత్తపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణయ్య మనవడు నామకరణ మహోత్సవానికి హాజరై, చిన్నారిని ఆశీర్వదించారు....

ఈ కార్యక్రమంలో అల్లపాడు ప్రతాప్,శ్రీనివాస్ గౌడ్,ధర్మ రావు,వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, మంత్ర నాయక్,శ్రీరాములు,రాధాకృష్ణ,రవి,లక్ష్మణ,టీ.ర వి,నాగరాజు,రజనీబాబు,వినయ్, తిమ్మప్ప,నరసింహులు, అశోక్,గోవిందు, వీరేష్, భాస్కర్, మహేందర్, నరేష్,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# (సీ కే న్యూస్) స్పందనతో ఈకేవైసి గడువు ను పెంచిన ప్రభుత్వం

## ప్రభుత్వానికి, (సీ కే న్యూస్) మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**జులై 31 (సీ కే న్యూస్) చేగుంట** :రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 31 వరకు ఈ కేవైసి గడువు పెంపు, రేషన్ కార్డు ఉన్న వారికి శుభవార్త చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, నేటితో ఈ కేవైసీ నేటితో జులై 31 ముగియగా (సీ కే న్యూస్) స్పందనతో దిగివచ్చిన ప్రభుత్వం మరో నెల ఆగస్టు 31 వరకు అవకాశం కల్పించగా,రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఈ వెసులుబాటు కల్పించింది, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దృష్టిలో పెట్టుకొని,ఆగస్టు 01 నుండి ఈకేవైసీతో సంబంధం లేకుండా ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు (3) నెలల రేషన్ ఇవ్వనుంది, ప్రజలకు ఈ వెసులుబాటు కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, (సీ కే న్యూస్) ప్రింట్ మీడియాకి స్పందనతో స్పందించగ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రజలు,



CK NEWS

### రేషన్ కార్డుదారులకు, ఈ కేవైసీకి, నేటితో ముగేయనున్న గడువు

- నకిలీ కార్డుల ఏరివేతే లక్ష్యం.
- కేవైసీ చేయించకుంటే రేషన్ బియ్యం బంద్.
- కేవైసీ పొడిగింపు కోరుకున్న ప్రజలు

జులై 30 (సీ కే న్యూస్) చేగుంట:అర్హులైన పేదలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలని ఉద్దేశంతో బోగస్ రేషన్ కార్డుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం, ఈ కేవైసీ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది, రేషన్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానించడం ద్వారా మరణించిన వారి పేర్లను తొలగించి అనర్హులను ఏరి వేయడానికి ఈ ప్రక్రియ ఎంతో దోహదపడుతుంది, దీనికి అనుకూలంగా జులై 31,07,2026 నాటికి గడువు ముగేయనుంది, కేవైసి ప్రక్రియ చివరి తేదీ, ఈ నెల 31 తో, ముగేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఇప్పుడిప్పుడే వర్షాలు ప్రారంభం కావడంతో ప్రజలు వ్యవసాయ పనుల్లో నిగ్నమయారు, ఈ పక్రియను మరో 15 రోజులు పొడిగించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, రైతగం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, ఎందుకంటే సర్వర్ పనిచేయకపోవడంతో అటు అధికారులు కూడా ఏమి చేయలేక పోతున్నారు, ప్రజలు మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా మరో 15 రోజులు గడువును పొడిగించి ప్రజలకు సంక్షేమ పథకాలు నిధులు చేరాలంటే గడువును పొడిగించినప్పుడే పేద నీరు పేదలకు, సంక్షేమ పథకాలు అందుతాయని, వారు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వాన్ని గడువును పొడిగించాలని వారు కోరారు,

CK NEWS
Date: 31 Jul 2026
Page: 5

## కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు,









**జులై 31 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండలం బోనాల గ్రామంలో సివిల్ రైట్స్ కార్యక్రమం చేగుంట ఎమ్మార్వో బాలలక్ష్మి ఆదేశాల మేరకు బోనాల గ్రామంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ కార్యక్రమం నిర్వహించారు, వారు మాట్లాడుతూ ఎస్సి కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషించిన గుళ్ళల్లోకి రాకుండా అడ్డుపడిన వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహాలు చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరపున 50 వేల రూపాయలు నగదు చెల్లిస్తుంది, మరియు విదేశాలలో చదువుకోవాలని ఉండి ఆర్థిక స్తోమత లేకుంటే వారి కొరకు ప్రభుత్వం (2) లక్షలు ప్రభుత్వం ఇవ్వనుంది, అలానే గ్రామాలలో పట్టణంలో అందరు కలిసిమెలిసి ఉంటూ కుల మత భేదాలకు అతీతంగా ఉండాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, చేగుంట ఎస్సై (2) బిక్య నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, గ్రామ సర్పంచ్, గ్రామ పాలన అధికారి పోచయ్య, పంచాయతీ సెక్రెటరీ గ్రామ పెద్దలు అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్, గ్రామ ప్రజలు మహిళలు, యువకులు పాల్గొన్నారు,

## తిరుమలాపురం గ్రామశీ లో దోమల నివారణకు ప్రత్యేక స్ప్రే కార్యక్రమం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని తిరుమలాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను ముమ్మరం చేశారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువలు, మురికి గుంటలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో 16 లీటర్ల హ్యాండ్ నాప్‌సాక్ స్ప్రేయర్ సహాయంతో దోమల మందును ప్రత్యేకంగా స్ప్రే చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి గ్రామపంచాయతీతో సహకరించాలని కోరారు.

గ్రామంలో ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాబాయి ఇంటిపై కన్నేసి.. దొంగలతో కుట్ర



- లక్ష్యం ఒక ఇల్లు.. దోచింది మరో ఇల్లు
- నాలుగుసార్లు రెక్కీ.. ఐదోసారి పోలీసుల వల
- ఆస్తి వివాదం.. అంతర్రాష్ట్ర దొంగలతో చేతులు కలిపిన మేనల్లుడు

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ జూలై 31 2026:** ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది నమోదైన గృహచోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, దర్యాప్తులో అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు గృహచోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

పోలీసుల కథనం ప్రకారం... ఏన్కూరుకు చెందిన గాదె నాగరాజు తన బాబాయి గాదె రామారావుతో ఉన్న ఆస్తి వివాదం నేపథ్యంలో అతని ఇంట్లో దొంగతనం చేయించాలని కుట్ర పన్నాడు. ఈ క్రమంలో జైలులో పరిచయమైన అలవాటైన నేరస్థులు జల్లేపల్లి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకీ, చిల్లరి సురేష్, ఖాజా నాగ వీర భాస్కరరావులను సంప్రదించాడు.

2025 జూన్ 17న నిందితులు ఏన్కూరుకు వచ్చి గాదె రామారావు ఇంట్లో చోరీకి ప్రయత్నించగా కుటుంబ సభ్యులు ఉండటంతో వెనుదిరిగారు. అనంతరం సమీపంలోని తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ చేసి రూ.1.10 లక్షల నగదుతో పాటు బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. దోచుకున్న సొత్తును గ్రామ శివారులో పంచుకున్నట్లు దర్యాప్తులో తేలింది.

ఆ తర్వాత కూడా పలుమార్లు గాదె రామారావు ఇంటి వద్ద రెక్కీ నిర్వహించినప్పటికీ ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో చోరీకి పాల్పడలేకపోయినట్లు పోలీసులు తెలిపారు. తిరుగు ప్రయాణాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని పలు ప్రాంతాల్లో గృహచోరీలకు పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారని వెల్లడించారు.

ఈ కేసులో జల్లేపల్లి వెంకటేశ్వరరావు, గాదె నాగరాజులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితులు సంఘటితంగా నేరాలకు పాల్పడుతున్న ముఠాకు చెందినవారని తేలడంతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 111 (ఆర్గనైజ్డ్ క్రైమ్)ను కూడా కేసులో చేర్చినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలు ఇళ్లకు తాళం వేసి వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్‌హెచ్‌వో ఎన్. సంధ్య సూచించారు.

## గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి: సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట.

రెండో ప్రమాద హెచ్చరిక జారీ.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 31,** గోదావరి వరదలు ఉధృతంగా పెరుగుతున్న నేపథ్యంలో పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచించారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సమాచారం ప్రకారం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం రాత్రికి 48 అడుగులు దాటి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉన్నందున ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

శుక్రవారం భద్రాచలం గోదావరి కరకట్ట ప్రాంతాలను పరిశీలించిన ఆయన, వరద ప్రభావిత గ్రామాల పరిస్థితిపై సంబంధిత తహసీల్దార్ల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు.

వరదల సమయంలో చేపలు పట్టడం, స్నానాలు చేయడం, ఈత కొట్టడం, సెల్ఫీలు లేదా ఫొటోలు తీసేందుకు నదీ తీరాలు, రేవులు, వాగులు, చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లరాదని హెచ్చరించారు. ప్రాణాలకు ముప్పు కలిగించే సాహసాలకు దూరంగా ఉండాలని సూచించారు.

అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకుని వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితర అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

అధికారులు అసురక్షితంగా ప్రకటించిన ప్రాంతాలు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసిన రహదారులు, వంతెనలు, కాజ్‌వేలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని స్పష్టం చేశారు.

వరదలకు సంబంధించిన అత్యవసర సమాచారం లేదా సహాయం కోసం జిల్లా వరద నియంత్రణ కంట్రోల్ రూమ్ 08743-232444 నంబర్‌ను సంప్రదించాలని సబ్ కలెక్టర్ సూచించారు.

## హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, దుప్పట్లు



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 01 2026:** ఏన్కూరు మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ (బీసీ వెల్ఫేర్) ద్వారా అందిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లను విద్యార్థులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అవసరమైన మౌలిక వసతులు మరింత మెరుగుపడితే విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేందుకు అనుకూలంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ హెచ్.డబ్ల్యూ.యా ప్రశాంత్, స్థానిక నాయకులు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు: జిల్లా సికే. న్యూస్ ప్రతినిధి** జిల్లాను హెచ్ఐవీ రహితంగా తీర్చిదిద్దడమే మన అందరి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బాధితులకు, అనుమానితులకు హెచ్ఐవీ, సిఫిలిస్, హెపటైటిస్-బి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనుమానితులను సమగ్ర తనిఖీ, కౌన్సెలింగ్ కేంద్రాలకు పంపించాలని, బాధితులకు క్రమం తప్పకుండా ఉచిత ఏఆర్‌టీ మందులు అందించాలని, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ టెస్టింగ్ సేవలను విస్తరించాలని తెలిపారు. అంతర్జాతీయ లక్ష్యమైన '95-95-95' సాధనకు శ్రమించాలని, హెచ్ఐవీ/ఎయిడ్స్ చట్టం--2017 ప్రకారం బాధితుల సమాచార గోప్యతను కఠినంగా కాపాడాలని సూచించారు.అంతకుముందు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్



నాగరాజు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమాల పురోగతిని, గర్భిణులు, నవజాత శిశువులలో వైరస్ సంక్రమణను అడ్డుకోవడంలో ఏఆర్‌టీ మందుల ప్రాముఖ్యతను వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పి.సాధన, అదనపు డీఎంహెచ్ఓ డా.ఈశ్వర్ రాజ్, ఏఆర్‌టీ వైద్యురాలు డా.పద్మిని ప్రియదర్శిని, డీఏపీసీయూ, ఐసీటీసీ , డీఎస్ఆర్‌సీ, ఏఆర్‌టీ, టీఐ, ఎల్‌డబ్ల్యూఎస్, సీఎస్సీ, మాస్ సిబ్బంది పాల్గొన్నారు

## పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం: బీఆర్ఎస్ నాయకులు



షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ షాద్ నగర్ పట్టణం శ్రీనగర్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజన్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, గోపాల్, ఎస్పీ శివ, సర్పంచ్ గీత వీరేశం, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, జూపల్లి శంకర్, కానుగు అంతయ్య, నంద కిషోర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, భువనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 01 2026:** వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీలో శుక్రవారం ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాళంగి వీరభద్రం, గ్రామపంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు అందరూ సహకరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు కోరారు.

# కాసుల వంతెన... నెలలకే కుంగిన రహదారి

- ప్రజాధనంతో నిర్మాణం.. ప్రజలకే ప్రమాదమా?
- మేడేపల్లి బ్రిడ్జి వద్ద బట్టబయలైన పనుల నాణ్యత
- ప్రారంభమైన కొద్ది నెలల్లోనే కుంగిన మేడేపల్లి వంతెన మార్గం




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ జూలై 31 2026:** ప్రజల రాకపోకలను సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఏన్కూరు--నాచారం ప్రధాన మార్గంలో మేడేపల్లి వద్ద కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ వంతెన ప్రారంభమై ఇంకా కొన్ని నెలలు కూడా గడవకముందే వంతెనకు ఆనుకుని ఉన్న అప్రోచ్ రోడ్డు స్వల్ప వర్షానికే కుంగిపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజాధనంతో నిర్మించిన ఈ అభివృద్ధి పనుల నాణ్యతపై స్థానికులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల కురిసిన వర్షం అనంతరం వంతెనకు అనుసంధానంగా ఉన్న రహదారి భాగం ఒక్కసారిగా కూరుకుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారి మరింత కుంగిపోయే ప్రమాదం ఉండటంతో ఈ మార్గంలో ప్రయాణించే వారికి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులకు ప్రమాదం మరింత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

కొత్తగా నిర్మించిన వంతెన వద్ద ఇంత తక్కువ కాలంలోనే రహదారి దెబ్బతినడం నిర్మాణ నాణ్యతపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. పనుల సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించారా? నాసిరకం నిర్మాణ సామగ్రిని వినియోగించారా? సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారా? అనే అంశాలపై ప్రజలు సమాధానాలు కోరుతున్నారు.

కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన పనులు స్వల్ప వర్షానికే దెబ్బతినడం ఆందోళన కలిగించే విషయమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రజాధనాన్ని ఖర్చు చేసిన ప్రతి నిర్మాణం దీర్ఘకాలం మన్నికగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని వారు గుర్తుచేస్తున్నారు.

పనులు పూర్తయ్యాయని చెప్పి చేతులు దులుపుకోవడం కాకుండా, సంబంధిత అధికారులు వెంటనే ఘటనాస్థలాన్ని పరిశీలించి రహదారి కుంగిపోవడానికి గల కారణాలను గుర్తించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యతలో లోపాలు తేలితే బాధ్యులైన కాంట్రాక్టర్‌తో పాటు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అదేవిధంగా, దెబ్బతిన్న అప్రోచ్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్మాణ పనుల నాణ్యతపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలోపు అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంటి పనివాడే దొంగతనానికి సూత్రధారి..

- వెండి, బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఇద్దరు నిందితులు అరెస్ట్.
- మొత్తం 1.4 కేజీల తులాల వెండి ఆభరణాలు,15 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం.
- బోథ్ సిఐ డి గురుస్వామి




**ఆదిలాబాద్ జిల్లా బోత్ సి కె ప్రతినిధి**

బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసును వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు బోథ్ సీఐ డి గురుస్వామి తెలిపారు.

ఈ నెల 29న బోథ్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 186/2026, సెక్షన్ 331(4), 305 దీహీ కింద కేసు నమోదైంది. కేసు వివరాల ప్రకారం, సోనాల మండలం సూర్యనగర్ (సఖేరా) గ్రామానికి చెందిన ధరావత్ వినోద్ కుమార్ ఈ నెల 26న తన తల్లిని తీసుకురావడానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఫరాస్‌గావ్ గ్రామానికి వెళ్లారు. వెళ్లే ముందు తన ఇంట్లో ఉన్న వెండి, బంగారు ఆభరణాలు మరియు నగదును ట్రంకు పెట్టెలో భద్రపరచి ఇంటికి తాళం వేసి వెళ్లారు.

ఈ విషయాన్ని ఇంటి పనివాడైన అర్జున్ ఆడే (ఆూ2) తనకు పరిచయం ఉన్న లిలిరథోడ్ గణేష్ (ఆూ1)లికు తెలిపాడు. తమకు వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని భావించిన ఇద్దరూ కలిసి దొంగతనానికి పథకం రచించారు. అదే రోజు రాత్రి ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో రథోడ్ గణేష్ ఇనుప రాడ్‌తో ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి ట్రంకు పెట్టెలో ఉన్న 1.4 కేజీల వెండి ఆభరణాలు, 15 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు రూ.2,000 నగదును అపహరించగా, అర్జున్ ఆడే ఇంటి బయట కాపలా కాశాడు. అనంతరం దొంగిలించిన సొత్తును తమ మధ్య పంచుకున్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన బోథ్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో నిందితులను గుర్తించారు. కేసు నమోదైన విషయం తెలుసుకుని చోరీ సొత్తుతో పరారయ్యేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి మొత్తం 1.4 కేజీల వెండి ఆభరణాలు, 15 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

ప్రజలు ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని బోథ్ పోలీస్ స్టేషన్ సీఐ డి గురుస్వామి సూచించారు.

దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ వి పురుషోత్తం, పోలీసు సిబ్బంది మదన్, హఫీజ్, రాహుల్, సంతోష్ లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి పురుషోత్తం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా బొద్దిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పదవీ విరమణ సన్మానోత్సవం



**సి.కే న్యూస్ జూలై 31 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**నలభై ఏళ్ల విద్యా సేవలకు ఘన వీడ్కోలుతాటికాయల ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, వేలాది మంది చిన్నారులకు అక్షరజ్ఞానంతో పాటు విలువలను అందించిన తాటికాయల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొద్దిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా గ్రామం భావోద్వేగ వాతావరణంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికింది. సుదీర్ఘ ఉపాధ్యాయ సేవలకు గుర్తింపుగా నిర్వహించిన పదవీ విరమణ సన్మానోత్సవం ఆప్యాయత, అభిమానాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి పలు మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వెంకటేశ్వర్ రెడ్డిని పూలదండలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడుతూ పలువురు జ్ఞాపికలు, సన్మాన పత్రాలు అందజేశారు.

తాటికాయల ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సంయుక్తంగా ప్రత్యేక సన్మాన పత్రాన్ని అందజేసి, పాఠశాల అభివృద్ధికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంది. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఉపాధ్యాయులు కొనియాడారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మసాగర్ ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిని ఒక బాధ్యతగా కాకుండా సమాజ నిర్మాణానికి పవిత్రమైన సేవగా భావించి పనిచేసిన వ్యక్తి వెంకటేశ్వర్ రెడ్డి అని అన్నారు. ఉద్యోగ జీవితమంతా నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో సేవలందించి విద్యార్థులకు ఆదర్శప్రాయమైన గురువుగా నిలిచారని పేర్కొన్నారు. పదవీ విరమణ ఉద్యోగానికి మాత్రమేనని, ఆయన సేవా ప్రస్థానం మాత్రం కొనసాగాలని ఆకాంక్షించారు.మాజీ ఎంఈఓ రాంధాన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని తన సొంత బిడ్డలా భావించి విద్యాబోధన చేసిన అరుదైన ఉపాధ్యాయుల్లో వెంకటేశ్వర్ రెడ్డి ఒకరని అన్నారు. విద్యాశాఖలో ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని, యువ ఉపాధ్యాయులకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.

స్థానిక సర్పంచ్ ననుబాల సోమక్క చంద్రమౌళి మాట్లాడుతూ, గ్రామ పాఠశాల అభివృద్ధిలో వెంకటేశ్వర్ రెడ్డి చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. పాఠశాలను గ్రామ గర్వకారణంగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర విశేషమని, ఆయన పదవీ విరమణతో ఒక ఆదర్శ ప్రధానోపాధ్యాయుడి సేవలు ముగిసినా, ఆయన చూపిన మార్గం మాత్రం ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు.

మాజీ సర్పంచ్ పెసరు రమేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలతో కలిసి మమేకమై పనిచేసిన ఉపాధ్యాయుడిగా వెంకటేశ్వర్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేసిన సేవలకు గ్రామం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు.

అనంతరం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తన ఉద్యోగ జీవితంలో సహకరించిన విద్యాశాఖ అధికారులు, సహచర ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తాను చేసిన సేవలకు లభించిన ఈ గౌరవం జీవితాంతం మరువలేనిదని, విద్యార్థుల ప్రేమాభిమానాలే తనకు లభించిన గొప్ప బహుమతిగా భావిస్తున్నానని చెప్పారు.

విశేషంగా, అదే రోజున వెంకటేశ్వర్ రెడ్డి షష్టిపూర్తి కూడా కావడంతో కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి వేడుకలను నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచర ఉపాధ్యాయులు కలిసి షష్టిపూర్తి, పదవీ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం భావోద్వేగాల మధ్య ముగిసింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ రాంధాన్, స్థానిక సర్పంచ్ ననుబాల సోమక్క చంద్రమౌళి, మాజీ సర్పంచ్ పెసరు రమేష్, ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణ, తాటికాయల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, పీఆర్టీయూ నాయకులు, వివిధ మండలాల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటన.



**రెండో ప్రమాద హెచ్చరికతో అధికార యంత్రాంగం అప్రమత్తం.**

**లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచన.**

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 31,** భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ కావడంతో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి విస్తా కాంప్లెక్స్ స్లూయిస్, కరకట్ట, స్నానఘాట్లు, కూనవరం--భద్రాచలం ప్రధాన రహదారిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

విస్తా కాంప్లెక్స్ స్లూయిస్ వద్ద వరద నీటి పారుదల, మోటార్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్, నీరు వేగంగా బయటకు వెళ్లేలా మోటార్లను నిరంతరం నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

కరకట్టపై నుంచి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్, గోదావరిలోకి ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని పోలీసు, రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రమాద ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. కూనవరం-- భద్రాచలం రహదారిపై వరద నీటి ప్రభావాన్ని సమీక్షించి, రాకపోకలకు అంతరాయం కలిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరిలో వరద ప్రవాహం వేగంగా పెరుగుతోందన్నారు. శుక్రవారం నీటిమట్టం 48 అడుగులకు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోందని, నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తామని చెప్పారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచామని కలెక్టర్ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలతో పాటు మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, మున్సిపల్, వైద్య, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 24 గంటలూ పనిచేస్తోందని, అత్యవసర పరిస్థితుల్లో 08744-241950 లేదా వాట్సాప్ 9392919743 ద్వారా సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, గోదావరి ఉధృతి అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు నదిలోకి దిగరాదని హెచ్చరించారు. సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ లేదా 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పర్యటనలో ఇరిగేషన్ ఎస్ఈ మహేశ్వరరావు, దేవస్థానం ఈవో దామోదర్‌రావు, తహసీల్దార్ రామకృష్ణ, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్‌తో పాటు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ఫ్రైడే కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్:- భీమ్యా నాయక్








**పెబ్బేరు మున్సిపాలిటీ జూలై /31 ( సి కే న్యూస్ )**ఈరోజు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో 7 వ వార్డు లో స్పెషల్ డ్రైవ్ ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ కాలనీలో ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో వ్యాధులు ప్రబలిస్తాయని నీటి నిలువ ఉంచకూడదని దానివల్ల దోమల వల్ల వ్యాధులు వస్తాయనీ ప్రజలు జాగ్రత్త ఉండాలని ఈ సందర్భంగా మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది కాలనీలలో శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ గణేష్, కౌన్సిలర్ శివ సాయి, మరియు మహిళ గ్రూప్ లీడర్లు ఆశవర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితర పాల్గొన్నారు..

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొందుర్గు మండలంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 31:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి,



మండలంలోని పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అజం అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జితేందర్, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, బ్యాటరి కృష్ణారెడ్డి, రాములు గౌడ్, కేకే కృష్ణ, సర్పంచ్‌లు విక్రమ్, అంజి, రాజ్‌కుమార్, రమేష్, ప్రభాకర్, అశోక్, యాదయ్య, మల్లయ్య, రామస్వామి, మనయ్య, నర్సింలు, గోపాల్, రాజేందర్ గౌడ్, జంగయ్య, జీపీఓలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు..

# సాక్షిని బెదిరించిన కేసులో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు

**అదిలాబాద్ జిల్లా సికే. న్యూస్** ........వివరాలలో 2025 ఆగస్టు 17వ తారీఖున ఇచ్చోడ మండల కేంద్రంలో ఫిర్యాదుదారు మహమ్మద్ అలీ ఇంటికి సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో నేరస్థుడు వనోలె పాండురంగ్ (53) ం/శీ రాంజీ, సత్ నెంబర్ గ్రామం కు చెందిన వ్యక్తి, ఫిర్యాదు దారికి ఇంటికి వెళ్లి కోర్టులో సాక్ష్యం చెప్తే నిన్ను నీ భార్యా పిల్లలను కూడా చంపేస్తానని బెదిరించడంతో ఈ చోట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఎస్సై వి పురుషోత్తం గారు ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి బ/ంవషి 329 (3),351 (2),252 బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి విచారణ చేపట్టి, దర్యాప్తు అనంతరం చార్జిషీటు కోటు నందు దాఖలు చేయగా కోర్టు డ్యూటీ అధికారి రవీందర్ రెడ్డి ఏఎస్ఐ ఐదుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పిపి రహీం గారు సాక్షులను విచారించి నేరం ఋజువు చేయగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు గారు నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగిందని కోర్టు లైసెన్ధికారి ఎం గంగా సింగ్ తెలిపారు.

కోర్టు కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# గోదావరి వరదలు: అశోక్‌నగర్ వాసులు అప్రమత్తంగా ఉండాలి.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 31,**భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరిగి 50 అడుగులకు చేరడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో బ్యాక్‌వాటర్ అశోక్‌నగర్ కాలనీలోకి, ఇళ్లలోకి ప్రవేశించినట్లయితే కాలనీవాసులు వెంటనే సమాచారం అందించాలని 11వ వార్డు సభ్యురాలు భూక్యా సుశీల కోరారు.

సమాచారం అందిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ కృష్ణదొర సహకారంతో అధికారులతో సమన్వయం చేసి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తామని ఆమె తెలిపారు.

సహాయం కోసం కాలనీవాసులు 9912680403, 9676744585 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో "సేఫ్ స్పోర్ట్స్ "తెలంగాణపై అవగాహన కార్యక్రమం




**సి కె న్యూస్ క్రీడా ప్రతినిది**

తెలంగాణ క్రీడా విధానం--2025లో భాగంగా క్రీడాకారులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏటీజీ) ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఇందులో భాగంగా రాష్ట్రంలోని క్రీడా వ్యవస్థలో సమగ్ర సేఫ్‌గార్డింగ్ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టింది.

ముఖ్యంగా బాలికలు, మహిళా క్రీడాకారులు భద్రతతో కూడిన వాతావరణంలో తమ ప్రతిభను పూర్తిస్థాయిలో ప్రదర్శించేందుకు అవసరమైన అవగాహన కల్పించే ఉద్దేశంతో "సేఫ్ స్పోర్ట్స్ తెలంగాణ" కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఈ కార్యక్రమం ద్వారా యువ క్రీడాకారులకు సురక్షితమైన క్రీడా వాతావరణం ప్రాముఖ్యత, మహిళా క్రీడాకారులు ఎదుర్కొనే సవాళ్లు, వ్యక్తిగత భద్రత, వేధింపులు లేదా దుర్వినియోగం ఎదురైనప్పుడు ధైర్యంగా స్పందించే విధానాలపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే క్రీడల్లో గౌరవం, పరస్పర మర్యాద, భద్రత వంటి విలువలను పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ నేపథ్యంలో శుక్రవారం హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యునెస్కోకు చెందిన శ్రద్ధా చిక్కేరూర్, యుగాంతర్ సంస్థకు చెందిన తేజస్విని మాదభూషి విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమై సేఫ్‌గార్డింగ్ ఇన్ స్పోర్ట్స్, వ్యక్తిగత భద్రత, ఏ విధమైన వేధింపులు లేదా దుర్వినియోగం జరిగినా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా క్రీడాకారుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, సమ్మిళితమైన, ప్రోత్సాహకరమైన క్రీడా వాతావరణాన్ని నిర్మించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను అందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనిత, హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ మమత, పి ఆర్ ఓ. సురేష్ కాలేరు తో పాటు పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి క్రీడాకారుడు భద్రతతో శిక్షణ పొందుతూ, ఆత్మవిశ్వాసంతో పోటీల్లో రాణించేలా సురక్షిత, సమ్మిళిత, క్రీడాకారుల కేంద్రిత వాతావరణాన్ని కల్పించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం శనివారం, సోమవారం గచ్చిబౌలి స్టేడియంలో కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి చెందిన కోచ్‌లు, క్రీడా పరిపాలనాధికారులకు క్రీడల్లో సేఫ్‌గార్డింగ్ అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల నాసా ప్రతిభ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

నాసా లో గద్వాల్ శాఖ కు జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే...

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు నాసా గద్వాల్ శాఖ కు జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను నేహా,సుమన శ్రీ,సుహాస్,గౌతమ్,సహస్ర,మోహన్,నిహాల్,ఫర్హాన్,కౌశిక్,వినయ్,నితిన్,నితేష్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ...

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి..

పుస్తకాలతో పాటు ఇలాంటి నాసా వంటి వాటిలో కూడా నైపుణ్యత పొంది ఉండాలి.

భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి సమాజానికి సేవ చేయాలని తెలిపారు.

మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు



రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ప్రభాకర్ గౌడ్, కిరణ్ నారాయణరెడ్డి, గద్వాల్ శాఖ ప్రిన్సిపాల్ విజయరత్నం,డీన్ మధు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముప్పు రహదారులపై కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన

- **సారపాక--రెడ్డిపాలెం, తూర్పాక--దుమ్ముగూడెం మార్గాల తనిఖీ.**
- **అవసరమైతే రహదారులు మూసివేసి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశం.**

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 31,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గోదావరి వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సాయంత్రం సారపాక-- రెడ్డిపాలెం, తూర్పాక--దుమ్ముగూడెం ప్రధాన రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

సారపాక--రెడ్డిపాలెం ప్రధాన రహదారిని పరిశీలించిన కలెక్టర్, గోదావరి నీటిమట్టం మరింత పెరిగితే వరద నీరు రహదారిపైకి చేరి రాకపోకలకు అంతరాయం కలిగే అవకాశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైతే వెంటనే బ్యారికేడ్లు ఏర్పాటు చేసి రహదారిపై వాహనాలు, ప్రజల రాకపోకలను పూర్తిగా నిలిపివేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

అనంతరం తూర్పాక--దుమ్ముగూడెం ప్రధాన రహదారిని పరిశీలించిన కలెక్టర్, ఇప్పటికే వరద నీరు రహదారిపైకి



చేరడంతో రాకపోకలను నిలిపివేసి మార్గాన్ని మూసివేసినట్లు అధికారుల నుంచి సమాచారం పొందారు. రహదారి వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడ్ల వద్ద నిరంతరం పోలీసు బందోబస్తు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు వరద నీటిలో ప్రయాణించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అవసరమైన చర్యలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

# అభివృద్ధి చరిత్రను చెరిపేయాలనే ప్రయత్నమా?

**సి కె న్యూస్ ప్రతినిది:**ఖమ్మం నియోజకవర్గ రాజకీయ పరిణామాలను ఇటీవల పరిశీలిస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వాలు మారినా, ప్రజల మనసుల్లో నిలిచిపోయిన అభివృద్ధి చరిత్రను చెరిపివేయడం సాధ్యం కాదు. అయితే, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హయాంలో ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన గుర్తులను లక్ష్యంగా చేసుకుని కొన్ని చోట్ల శిలాఫలకాలు, శంకుస్థాపన గుర్తులు, పార్టీ జెండా గద్దెలు తొలగించబడుతున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ చర్యలను భారత రాష్ట్ర సమితి రాజకీయ కక్షసాధింపు చర్యలుగా అభివర్ణిస్తోంది.

పువ్వాడ అజయ్ కుమార్ వరుసగా పదేళ్లపాటు ఖమ్మం ప్రజలకు ఎమ్మెల్యేగా, తెలంగాణ రాష్ట్ర మంత్రిగా సేవలందించారు. ఆ కాలంలో ఖమ్మం నగరం మరియు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. రహదారుల విస్తరణ, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల మెరుగుదల, విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత, పట్టణ సుందరీకరణ, క్రీడా మౌలిక వసతుల కల్పన వంటి అనేక కార్యక్రమాలు ఆయన హయాంలో వేగంగా అమలయ్యాయని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే నాయకుడిగా, అభివృద్ధినే రాజకీయాల కేంద్రబిందువుగా భావించిన నాయకుడిగా పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక గుర్తింపు పొందారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఖమ్మం నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలు చేయడంలో పువ్వాడ అజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారని బీఆర్ఎస్ అభిప్రాయపడుతోంది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ వంటి కార్యక్రమాల ఫలితాలు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.


బీఆర్ఎస్ వాదన ప్రకారం, పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా తుమ్మల నాగేశ్వరరావు, ఆయనపై మట్టి, ఇసుక అక్రమాలు, మాఫియా నిర్వహణ, అరాచక పాలన వంటి అనేక ఆరోపణలు చేశారని గుర్తు చేస్తున్నారు. అయితే, ఆ ఆరోపణలకు తగిన ఆధారాలు చూపకుండా రాజకీయ ప్రయోజనాల కోసమే అసత్య ప్రచారం చేశారని బీఆర్ఎస్ నాయకులు అప్పటినుంచే వాదిస్తూ వచ్చారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలువడుతున్న వివిధ ఆరోపణలు, విమర్శలు, ప్రజల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిని ప్రస్తావిస్తూ, గతంలో తాము ఎదుర్కొన్న ఆరోపణలే ఇప్పుడు కాంగ్రెస్ పాలనపై వినిపిస్తున్నాయనే అభిప్రాయాన్ని బీఆర్ఎస్ వ్యక్తం చేస్తోంది. గతంలో చేసిన విమర్శలకు విరుద్ధంగా నేడు అదే అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నలు ఎదుర్కొంటోందని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, పారదర్శకత, వనరుల వినియోగం వంటి అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు.

బీఆర్ఎస్ అభిప్రాయం ప్రకారం, అభివృద్ధి కార్యక్రమాలను పక్కనబెట్టి రాజకీయ ప్రతీకార చర్యలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొంటోంది. శిలాఫలకాలను తొలగించడం, జెండా గద్దెలను కూల్చివేయడం లేదా గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి గుర్తింపులను చెరిపివేయడం ద్వారా చరిత్రను మార్చలేరని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ప్రజల జీవితాల్లో కనిపించే అభివృద్ధి, వారు పొందిన ప్రయోజనాలే ఒక ప్రభుత్వానికి నిజమైన గుర్తింపని వారు పేర్కొంటున్నారు.

ప్రజాస్వామ్యంలో అధికారాలు శాశ్వతం కావు. కానీ ప్రజల కోసం చేసిన సేవలు, నిర్మించిన మౌలిక వసతులు, సాధించిన అభివృద్ధి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఖమ్మం ప్రజలు రాజకీయ విద్వేషం కంటే అభివృద్ధిని కోరుకుంటున్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిస్తూ, కొత్త అవకాశాలను సృష్టిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే నాయకత్వమే కాల పరీక్షను తట్టుకుంటుందని రాజకీయ పరిశీలకులు కూడా అభిప్రాయపడుతున్నారు.

అభివృద్ధిని అడ్డుకోవచ్చు, ఆలస్యం చేయవచ్చు; కానీ ప్రజల కోసం చేసిన సేవలను, ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకత్వాన్ని ఎవరూ చెరిపివేయలేరని బీఆర్ఎస్ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.




# ఆదర్శ కమ్యునిస్టు ముత్తయ్య

- **సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : సీపీఐ నాయకులు బస్వాపురం గ్రామానికి చెందిన బుర్ర ముత్తయ్య శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు.ఆయన మరణవార్త తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బస్వాపురం చేరుకొని ముత్తయ్య మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ముత్తయ్య బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.ముత్తయ్య కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు, శాఖ కార్యదర్శి నర్సింహారావు, ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు, నాయకులు యాలాద్రి, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం నగరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్..




**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:**ఖమ్మం నగర కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ మదర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాటర్ ప్లాంట్‌లిను మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా బచ్చు విజయ్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, ప్లాంట్‌లోని మోటార్లను ఆన్ చేసి తాగునీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌ను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఈ సేవలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు.

అనంతరం షేక్ మదర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన ప్రారంభించిన ఈ నూతన వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి, అయ్యప్ప రెడ్డి, నాయకులు చిలుమూరు కోటి , సద్దాం షేక్, మాటేటి కిరణ్, యం డి ఫయజ్ , హెచ్. ప్రసాద్, హెచ్ వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు బి ఎస్ ఎన్ రెడ్డి, మెడబోయిన.పెద్ద మల్లేశం, కాట్రాల దినేష్, మెడబోయిన .ఉపేందర్, కొచ్చర్ల. రాజు, కోట్నాల. ఉపేంద్ర చారి, కొట్టే .నాగేంద్రబాబు, వంగర కొండల్,గాజుల .అనిల్, తోట. సుధాకర్, గెలవయ్య , తంగిల్లపల్లి శ్రీనివాస్ తీగల సతీష్ గౌడ్, మిర్యాల రమేష్, కొల్లేరి. సురేష్ మరియు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొందాలి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 31. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య.
జెడ్పీహెచ్ఎస్ కొమ్మాయిగూడెం లో అవగాహన సదస్సు.
విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొంది ఉండాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. రామన్నపేటమండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సుక్క శ్రావణ్ కుమార్, ప్యానల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ప్రాథమిక విధులు, బాలల రక్షణ, బాలల హక్కులు, సేఫ్ టచ్ -- అన్‌సేఫ్ టచ్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బాలల భద్రత, హక్కుల పరిరక్షణ, విద్య ప్రాధాన్యత మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ప్రతి విద్యార్థి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కానుగంటి శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సఫియా బేగం, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యు.పి.యస్ వెంకంపేట పాఠశాల విద్యార్థులకు15000.00 రూపాయలు విలువ చేసే టీవీ ని బహుకరించిన విజయ్ వర్ధన్, సర్కిల్ ఇన్స్పెక్టర్, హైదరాబాద్ =/ూ గద్వాల, అభినందించిన గద్వాల మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యను మరింత చేరువ చేసేందుకు గాను గద్వాల్‌లోని వెంకంపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు టెలివిజన్ బహుకరించారు.

గద్వాల్ నివాసి కె. వెంకట రాములు,రిటైర్డ్ ఉపాధ్యాయులు కుమారుడైన హైదరాబాద్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ (జ×) కె. విజయ్ వర్ధన్ విద్యార్థుల చదువుకు సహాయపడాలనే ఉద్దేశంతో తన మిత్రుడు ఐన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హంపయ్య కోరిక మేరకు ఈ టీవీని విరాళంగా అందించారు.

ఈ కార్యక్రమానికి గద్వాల్ మండల విద్యాశాఖాధికారి యస్. శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమం కోసం ముందుకు వచ్చి టీవీని విరాళంగా ఇచ్చిన దాత విజయ్ వర్ధన్‌ను అభినందించారు. నేటి డిజిటల్ యుగంలో దృశ్య మాధ్యమం (ఎఅంబుశ్రీ వీవఽఖు) ద్వారా పాఠ్యాంశాలను బోధించడం వల్ల విద్యార్థులకు విషయాలు సులభంగా అర్థమవుతాయని పేర్కొన్నారు.
పాఠశాలకు సహాయం అందించిన సీఐ విజయ్ వర్ధన్ కు ప్రధానోపాధ్యాయులు హంపయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లిరమేష్, శ్యామల, ఉషా కుమారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వలిగొండ మండలంలో ఘనంగా బిజెపి 'ప్రవాస్ యోజన' కార్యక్రమం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 31.భారతీయ జనతా పార్టీ చేపట్టిన 'ప్రవాస్ యోజన' కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలంలో రెండో రోజు పర్యటన ఉత్సాహభరితంగా సాగింది. మండలంలోని వర్కట్ పల్లి, సంగెం శక్తి కేంద్రాల పరిధిలోని బూతులలో నాయకులు విస్తృతంగా పర్యటించారు.
ఈ కార్యక్రమానికి వలిగొండ మండలనికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీ పాశం భాస్కర్ హాజరయ్యారు. వివిధ క్షేత్రాల పరివార సమూహాలను కలిశారు. విశ్వహిందూ పరిషత్ (ఎవూ), రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (=ూూ) పూర్వ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై పలు విషయాలపై చర్చించారు. శక్తి కేంద్రాల పరిధిలోని బూతులలో పర్యటించి, అక్కడ జరుగుతున్న 'సర్' ప్రక్రియ సరళిని నేరుగా పరిశీలించారు.
వర్కట్ పల్లి, సంగెం శక్తి కేంద్రాల పరిధిలో బిజెపి మండలాధ్యక్షుడు శ్రీ బోల్ల సుదర్శన్ అధ్యక్షతన మండల పదాధికారులు, ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ పాశం భాస్కర్ మాట్లాడుతూ --- "మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, ఎదుగుదలకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై శక్తివంచన లేకుండా పనిచేయాలి. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో పరివార్ క్షేత్ర ప్రతినిధులు: సుదర్శన్ రెడ్డి, శివానంద చార్యులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, తానేష, నరసింహ జిల్లా కార్యవర్గ సభ్యులు: మైసొల్ల రామనర్స్, రాస వెంకట్ ఐబూత్ అధ్యక్షులు ఉ దీూాలు: మండలోజు రాజేశ్వర ఆచారి, కుమారస్వామి, నాగరాజు?మండల పదాధికారులు: నాగరాజు, రంజిత్ రెడ్డి, అమరేందర్, రమేష్ మాజీ వార్డ్ మెంబర్ లోడే సుజాత లింగస్వామి గౌడ్, దయాకర్, వెంకటేశం, మహేష్, స్వామి, శ్రీనివాస్, ఎర్రగోని శ్రీనివాస్, కంది బాల్ రెడ్డి, సందీప్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల డిసెంట్..!

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల నేడు నిర్వహిస్తున్న గద్వాల్ పురపాలికలోని
మున్సిపల్ సాధారణ సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల అసమ్మతి,
3, 6, 7, 9, 11, 15, 18, 19, 22 అంశాలపై డిసెంట్ ప్రకటించిన కౌన్సిలర్లు
చైర్‌పర్సన్‌కు ప్రత్యేక లేఖ అందజేసి అభ్యంతరాల నమోదు.
ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ ని కలవనున్నట్లు వెల్లడించిన




మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్లలు.

## గుత్తి పాస్టర్ రెవ అద్భుత కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈ రోజు గద్వాల జిల్లా కేంద్రంలో సంగాల చెరువు సమీపంలో రింగ్ రోడ్డు దగ్గర బైబిల్ మిషన్ గుత్తిశాల ప్రార్థన మందిరం నందు లిగుత్తి పాస్టర్ రెవ అద్భుత కుమార్ లి జన్మదినం సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.
అద్భుత కుమార్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు..
ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...
దైవ సమానులు పాస్టర్ అద్భుత కుమార్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
రెవ అద్భుత కుమార్ తమ ప్రార్థనలతో పేద ప్రజల కష్టాలను తీరుస్తూ దేవునిపట్ల ప్రజలకు విశ్వాసం, నమ్మకాన్ని కల్పిస్తూ ప్రజలలో క్రమశిక్షణ, దేవుని పై భక్తి భావాన్ని పెంచుతూ నిరంతరం దేవుని సేవలో ఉంటూ ఆ యేసు ప్రభువుని అనునిత్యం ప్రార్థిస్తూ ప్రజల కష్టాలను తీరుస్తున్నారని కొనియాడారు.
భవిష్యత్తులో అద్భుత కుమార్ దేవుని ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజులు వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ ప్రభువుని ప్రార్థించడం జరిగింది...
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, సింగల్ విండో డైరెక్టర్ రఘ కుమార్ శెట్టి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ కురుమన్న, నాయకులు ఆలీ, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్, మహేష్, నవీన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10 మంది టీబీ రోగులను దత్తత తీసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :జోగులాంబ గద్వాల జిల్లా
జిల్లా వైద్య ఉ ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ సంధ్యా కిరణ్మయి మరియు జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి (డీటీఓ) డాక్టర్ జి. రాజు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి 10 మంది టీబీ రోగులను దత్తత తీసుకొని వారికి పోషకాహార (న్యూట్రిషనల్) కిట్లను అందజేశారు.
ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ సంధ్యా కిరణ్మయి మాట్లాడుతూ, టీబీ రోగులు తప్పనిసరిగా సమతుల్యమైన మరియు ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని, సరైన చికిత్సతో పాటు పోషకాహారం తీసుకోవడం ద్వారా టీబీ నుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా టీబీ రోగులను దత్తత తీసుకొని వారికి చేయూతనందించిన
సంగాల అయ్యపు రెడ్డిని ఆమె అభినందిస్తూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.
జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ జి. రాజు మాట్లాడుతూ, జిల్లాలోని యువత, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు మరియు సేవాభావం కలిగిన దాతలు ముందుకు వచ్చి మరింత మంది టీబీ రోగులను దత్తత తీసుకొని వారికి పోషకాహారం అందించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు...
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదిక్, సూపర్వైజర్లు విజయ్, కిరణ్, హనుమంతు, నర్సింహులు, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, ఆశ కార్యకర్తలు, టీబీ రోగులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గద్వాల నియోజకవర్గం నిరుద్యోగ యువతీ, యువకులకు శుభవార్త ..



**ఆగస్టు 5వ తేదీ నాడు పోలీస్ కానిస్టేబుల్ ఉ ఎస్సై తరగతులు ప్రారంభం...**

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో లిదీఖవీ= స్టడీ సర్కిల్ నందు గద్వాల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకులకు పోలీస్ ఎస్.ఐ మరియు కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ను ఆగస్టు 5వ తేదీ నాడు ఉదయం 9:00 గంటలకు తరగతులను ప్రారంభించడం జరుగుతుంది. అపార అనుభవం గల లెక్చరర్లతో కోచింగ్ సెంటర్ ను నిర్వహించడం జరుగుతుంది.
నిర్వహణ స్థలం :-
వాసవి కమ్యూనిటీ హాల్, సాయి కృప హాస్పిటల్ దగ్గర, కొత్త బస్టాండ్ ఎదురుగా గద్వాల్..
గమనిక : ప్రతిరోజు తరగతులు ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు జరుగును..
ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క యువతి యువకులు సద్వినియోగం చేసుకోగలరు

## గూడూరు గ్రామంలో ఐమాక్స్ లైటింగ్‌ని ప్రారంభోత్సవం చేసిన కొత్తూరు మాజీ ఎంపీపీ

- కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసుధన్ రెడ్డి,
- సొంత నిధులతో ఐమాక్స్ లైటింగ్
- గూడూరు లో ఏర్పాటు చేసిన,
- కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,
- ప్రజల భద్రతకు మెరుగైన లైటింగ్ వ్యవస్థ కీలకం,



షాద్‌నగర్ నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి,జులై 31: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద మెరుగైన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని మాజీ ఎంపిపి మధు సుధన్ రెడ్డి స్పష్టం చేశారు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రాత్రివేళ రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారులున కాలినడకన వెళ్లే ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో ఐమాక్స్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు సూచించారు
ఐమాక్స్ లైటింగ్ వల్ల గూడూరు గ్రామం మరింత అందం చేకూరడమే కాకుండా రాత్రి సమయంలో ప్రజలకు భద్రత కూడా పెరుగుతుందని నాయకులు తెలిపారు ముఖ్యంగా మహిళలు వృద్ధులు విద్యార్థులు వాహనదారులకు రహదారులపై మెరుగైన వెలుతురు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గూడూర్ ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెండ్లి మడుగు రాజ్ గౌడ్,మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి గూడూరు మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్ ,మక్తగూడ ఉపసర్పంచ్ ఎలుగని రాములు గౌడ్,మీసాల సదానంద,వార్డు సభ్యులు,అరవింద్ గౌడ్,బోకుల రాజు,పాపిరెడ్డి, జయేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,దయానంద రెడ్డి, రాజేష్,దశరత నాయక్, మక్తగూడ మాజీ సర్పంచ్ రాజు , మల్లాపూర్ తండా మాజీ సర్పంచ్ రవి నాయక్ ,పి లింగం గౌడ్, పి కుమార్ గౌడ్ మైలారం నరేందర్,మైలారం రవి బ్యాగరి,పోచయ్య, వెంకటేష్,దయ్యాల పాండు,చందర్ నాయక్, గోపాల్ నాయకు నరేష్ నాయక్,రవి,బీటెక్ రాందాస్, యువజన నాయకులు యూత్ సభ్యులు గూడూరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎం.డి. ఇస్మాయిల్ న్యాయవాదులకు చేసిన సేవలు మరువలేనివి- బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ శ్రీనివాసరావు,ూ×ూఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పార్థసారథి
దివంగత అడ్వకేట్ ఎం.డి. ఇస్మాయిల్ గారి మూడవ వర్ధంతి సందర్భంగా భువనగిరి బార్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన స్మారక సభ మరియు "ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ -- సైబర్ క్రైమ్స్" న్యాయ విజ్ఞాన సదస్సులో బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ూ×ూఖ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పార్థసారథి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎం.డి. ఇస్మాయిల్ న్యాయవాదుల హక్కులు, సంక్షేమం కోసం, అలాగే పేదలకు న్యాయం అందించేందుకు జీవితాంతం కృషి చేసిన గొప్ప న్యాయవాదిగా నిలిచారని కొనియాడారు. న్యాయవాద వృత్తి కేవలం ఉపాధి కోసం మాత్రమే కాకుండా, సమాజాన్ని చైతన్యవంతం చేసి సామాజిక మార్పుకు దోహదపడే బాధ్యతాయుతమైన వృత్తి అని పేర్కొన్నారు.
ూ×ూఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలోని న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రతి న్యాయవాదికి డెత్ బెనిఫిట్, హెల్త్ కార్డులు అందించడంతో పాటు, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10,000 స్టైఫండ్ మంజూరు చేయాలని, మహిళా న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన విశాఖ కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని ఎం.డి. ఇస్మాయిల్ గారి సేవలను స్మరించుకుని ఘనంగా నివాళులర్పించారు.

## ఉత్తమ విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ప్రోత్సాహకం





**నక్కపల్లి, సి కె న్యూస్ ప్రతినిధి** : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉద్దండపురం లో శుక్రవారం బిగ్ హెల్ప్ సంస్థ ఫౌండేషన్ డే సందర్భంగా 2025- 26 విద్యా సంవత్సరంలో పరీక్షలలో మొదటి ,రెండవ స్థానాలు సాధించిన విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ వారు నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ నగదును నక్కపల్లి మండల విద్యాశాఖ అధికారి-1 కె.నరేష్, ఉద్దండపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ-2 ఆర్ .నాగన్నదొర చేతుల మీదుగా ప్రధమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్దండపురం బిగ్ హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం .నీలకంఠ కుమార్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. బిగ్ హెల్ప్ సంస్థ సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారులు ఇరువురు ఈ విద్యార్థులను అభినందించారు. బాగా చదువుతూ పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.

## సమాజంలో గురువుల స్థానం ప్రత్యేకమైనది






**నక్కపల్లి, సి కె న్యూస్ ప్రతినిధి** :సమాజంలో ఉపాధ్యాయులు (గురువులకు )ఉన్న స్థానం ప్రత్యేకమైనదని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ లు అన్నారు. శుక్రవారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్.ఎన్. కుమారి, పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా హాజరయ్యారు. హెచ్.ఎమ్.ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినంధన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ, విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసిన ఆమె సేవలను కోనియాడారు. అంకితభావం, నిస్వార్ధసేవ, నిజాయితీకి మారుపేరుగా ఆమె నిలిచారని అన్నారు..అనంతరం పాఠశాల తరపున ఉపాధ్యాయురాలు కుమారి ని వేదమంత్రోచ్చారణల నడుమ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మున్నీషాబేగం, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గొర్ల గోవిందరావు, రజాక్, శ్రీపాద సత్యదేవశర్మ, ప్రణవ్ రామ్ వివిధ ఉపాధ్యాయసంఘ అధ్యక్షులు ఏడిద కృష్ణ, టి.వి.రమణ, లతోపాటు గ్రామపెద్దలు మదీనా, విశ్రాంత ఉపాధ్యాయులు బి.లక్ష్మణరావు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దస్తావేజు లేఖర్ల సమ్మె

- పెన్ డౌన్ చేసి వినూత్న నిరసన
- నేటి నుండి విధులకు హాజరు



**నక్కపల్లి, సి కె న్యూస్ ప్రతినిధి** : రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలంటూ దస్తావేజ్ లేకర్ల పెన్ డౌన్ నిరసన కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది.నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు తమ వృత్తిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.దస్తావేజు లేఖరులు జీవో నెంబర్ 396 రద్దు చేయాలని తమ వృత్తికి భద్రత కల్పించాలని పెన్ డౌన్ చేసి వినూత్నంగా నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇదే వృత్తి మీద జీవిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిపిపి విధానం వల్ల తమ భవిష్యత్తు ప్రశ్నార్ధకం గా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ , ఉపాధ్యక్షుడు ఎన్ వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, సాయి తేజ, కూరపాటి సూర్యనారాయణ, నూకరాజు, గోవిందు, చిరంజీవి, బొంతు రాజు, లక్ష్మి, ధారబాబు, రమేష్, నవీన్, లోకేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్.,

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి.. ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం

కర్ణాటక నుంచి భారీగా వస్తున్న వరద నీరు.. 24 గేట్ల ద్వారా నీటి విడుదల



గద్వాల:- వర్షాలు, వరదల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్యతో కలిసి జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించారు. కృష్ణా నదికి కర్ణాటక రాష్ట్రం నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని, ప్రాజెక్ట్‌లోని నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ప్రస్తుత వరద ప్రవాహం, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, ఎత్తిన గేట్లు, భవిష్యత్‌లో ఏర్పడే పరిస్థితులపై ఎస్పీకి వివరించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్ట్‌కు సుమారు 1,30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 1,15,515 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్‌లో 64 గేట్లు ఉండగా, ప్రస్తుతం 24 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తునట్లు వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కృష్ణా నదికి వచ్చే వరదలు, భారీ వర్షాల కారణంగా ఎలాంటి విపత్తు ఎదురైనా పోలీస్ శాఖ తక్షణమే స్పందించి ప్రజలను రక్షించేందుకు సిద్ధంగా ఉందన్నారు.కర్ణాటక నుంచి వరద ప్రవాహం మరింత పెరిగిన పక్షంలో జిల్లాలోని ఆరు గ్రామాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున, ఆయా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు.వరదలు, భారీ వర్షాల సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, ఏఈలు సుదర్శన్, సిద్దయ్య, కిషోర్ కుమార్, గద్వాల రూరల్ ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్, ధరూర్ ఎస్ఐ నందికర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) -- 2026



**ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ**
**ఆర్డీవో రామ భూపాల్ రెడ్డి**

**ధర్మవరం సి కె న్యూస్ ప్రతినిధి** ప్రభుత్వ,కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) 2026 ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని ఆర్డిఓ రామ భూపాల్ రెడ్డి తెలిపారు.అనంతరం మాట్లాడుతూ,

ధర్మవరం అసెంబ్లీ నియోజక వర్గంలో జులై 1వ తేదీ అర్హత తేదీగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ 2026 ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాలు జులై 31వ తేదీన ప్రచురించడం జరిగిందని తెలిపారు.,

ముసాయిదా ఓటర్ల జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు,ఎన్నికల నమోదు అధికారి (జు=హా),సహాయ ఎన్నికల నమోదు అధికారులు, కార్యాలయాలలో , ఇతర నిర్దేశిత ప్రదేశాలలో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. అలాగే,ప్రజల సౌకర్యార్థం ముసాయిదా ఓటర్ల జాబితాలు అధికారిక ఎన్నికల పోర్టల్‌లో కూడా అందుబాటులో ఉంచబడతాయి అని తెలిపారు మే 25వ తేదీ నాటికి ఓటర్లు జులై 31వ తేదీ నాటికి ఓటర్లు తొలగించబడిన ఓటర్లు,అర్హత కలిగిన ప్రతి పౌరుడు ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా,ఇతర ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని వారు తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ తమ పేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో లేకపోయినట్లయితే లేదా ఓటరు వివరాలలో ఏవైనా తప్పులు/లోపాలు ఉన్నట్లయితే, ఎస్ ఐ ఆర్--2026 షెడ్యూల్‌లో నిర్దేశించిన గడువులో సంబంధిత బి ఎల్ వో లు,ఏ ఈ ఆర్ వో లకు క్లెయిమ్‌లు అభ్యంతరాలను సమర్పించవచ్చు అని తెలిపారు.

ప్రజలు క్రింది అంశాలకు సంబంధించి దరఖాస్తులు సమర్పించవచ్చు అని తెలిపారు.క్లెయిమ్‌లు అభ్యంతరాల దాఖలుకు సంబంధించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలను అందించడంతో పాటు, సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా సంబంధిత బి ఎల్ ఓ లకు,ఏ ఈ ఆర్ వో లకు తగిన సూచనలు జారీ చేయబడినవి తెలిపారు.అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు,ప్రజలు ఈ సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొని, అర్హులైన ఓటర్ల పేర్ల చేర్పు లేదా ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలు/తప్పులను సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు ఓటరు వివరాలను పరిశీలించుకుని,తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని వారి స్పష్టం చేశారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన

**జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**



**ధర్మవరం,జూలై 31 సి కె న్యూస్ ప్రతినిధి** ధర్మవరం మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తనిఖీ చేశారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ నెలవారీ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎంల భద్రత విషయంలో రాజీ పడకూడదని,24/7 పటిష్టమైన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.గోడౌన్ వద్ద భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం,రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,ధర్మవరం తహసీల్దార్ దేవరాజు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 11 రోజుల దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్ ఉద్యమం ముగింపు

- ధర్మవరంలో పెన్‌డౌన్ విరమించిన దస్తావేజు లేఖరులు
- జీవో నెం.396 రద్దు చేయాలని మరోసారి డిమాండ్
- (ఆర్ యస్ కె) విధానాన్ని అమలు చేయొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- దస్తావేజు లేఖరుల ఉద్యమానికి వైఎస్సార్‌సీపీ నాయకుల సంఘీభావం
- డిమాండ్లు నెరవేరకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక
- ఆగస్టు 1 నుంచి యథావిధిగా విధుల్లోకి దస్తావేజు లేఖరులు
- దస్తావేజు లేఖరుల ఉపాధి కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- జీవో 396పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని దస్తావేజు లేఖరుల డిమాండ్

**ధర్మవరం, సి కె న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 396ను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు జూలై 20 నుంచి 31వ తేదీ వరకు చేపట్టిన పెన్‌డౌన్ నిరసన కార్యక్రమం శుక్రవారం ముగిసింది.11 రోజులపాటు కొనసాగిన ఈ పెన్ డౌన్ దీక్షను చివరి రోజు అధికారికంగా విరమించారు.

ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు మాట్లాడుతూ,తమ నిరసనకు



స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు సంఘీభావం తెలిపారు.

జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని,ఆర్ఎస్‌కే (ఆర్ యస్ కె) విధానాన్ని అమలు చేయకుండా దస్తావేజు లేఖరుల జీవనోపాధిని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా మద్దతు అందిస్తామని తెలిపారు.

ఆగస్టు 1వ తేదీ నుంచి దస్తావేజు లేఖరులు యథావిధిగా తమ విధులను నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు జావేద్,ఉపాధ్యక్షుడు భాస్కర్,కార్యదర్శి మహేంద్ర,సంయుక్త కార్యదర్శి నాగార్జున, కోశాధికారి మల్లికార్జున, దస్తావేజు లేఖరులు, వారి సహాయకులు, డీటీపీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేస్తాం

**మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య**



**ధర్మవరం, సి కె న్యూస్ ప్రతినిధి** పట్టణములోని 40 వార్డులలో ఉన్న పెన్షన్ల దార్ల ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణములో 17,682 మంది పెన్షన్దారులకు 7 కోట్ల 78 లక్షల 23 వేల 500 రూపాయలను పంపిణీ చేస్తామన్నారు.ఆగస్టు 1వ తేదీ సాయంత్రం లోపు పూర్తిచేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఒకవేళ అనానుకూలంగా పింఛన్ తీసుకొని పెన్షన్ దారులకు ఆగస్టు మూడవ తేదీ లోపల పంపిణీ చేస్తామని తెలిపారు. పెన్షన్ దారులు సిబ్బందికి ఎటువంటి డబ్బు ఇవ్వరాదని వారు స్పష్టం చేశారు. కావున సకాలంలో పెన్షన్స్ తీసుకోవాలని తెలిపారు.